MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 20-05-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# చిట్కుల్‌లో కుల బహిష్కరణ

- ఎల్లమ్మ కుటుంబంతో ఎవరు మాట్లాడ కూడదని కుల పెద్దల హుకుం
- మాట్లాడితే దండుగేసుడే దంచి తాగుడే కుల పెద్దల తీరు
- ఎల్లమ్మ కుటుంబంతో మాట్లాడిన వారికి రూ. 27 వేలు జరిమాన
- పిర్యాదు చేసిన పట్టించుకోని చిలప్ చెడ్ పోలీసులు
- విసుగు చెందిన ఎల్లమ్మ కుటుంబం జిల్లా కలెక్టర్ కి పిర్యాదు



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 19:** పొత్తుల బోరుకాడ ఏర్పడిన చిన్న సమస్యను కుల బహిష్కరణ వరకు తీసుకెళ్ళారు కుల పెద్దలు. విసుగు చెందిన బాధితులు సోమవారం జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెలితే మెదక్ జిల్లా, నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని, చిలప్ చెడ్ మండలం చిట్కుల్ గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇద్దరు పాలొల్ల మద్య ఏడాది క్రితం పొత్తుల బోరుకాడ ఏర్పడిన చిన్న సమస్యలొ తల దూర్చిన కుల పెద్దలు గొలుసు గారి ఎల్లమ్మ కుటుంబాన్ని కులం నుండి వేలేస్తున్నట్టు ప్రకటించారు. గత ఏడాది గొలుసు గారి కుమార్, మరియు గొలుసుగారి సూరయ్యాలు వ్యవసాయం చేసుకొని జీవనం కొనసాగిస్తుంటారు. అయితే ఒక రోజు సూరయ్య, కుమార్ ల మద్య నీటి పంచాయతీ ఏర్పడింది. నీటి పంపకంలో వచ్చిన విభేదాలను సూరయ్య కుల పెద్దల వద్దకు తీసుకెళ్లాడని తెలిసింది. అయితే కుల పెద్దలు ఇద్దరికి నచ్చచెప్పి కుమార్ ని ఒక జమానాత్ వ్యక్తిని అడిగారు. దానికి కుమార్ ఒప్పుకోలేదని కుమార్ కుటుంబ సభ్యుల ద్వార తెలిసింది. దానికి కోపోద్రేకులయిన కుల పెద్దలు అదే రాత్రి నుండి సూరయ్య ఇచ్చిన కల్లు పార్టీలో గొలుసు గారి ఎల్లమ్మ కుటుంబాన్ని బహిష్కరించి

మిగతా 2లో





2లో

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి
- రైతులకు కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు అందించాలి
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి. హనుమంతరావు

# దొంగలను పట్టుకున్న నల్లగొండ పోలీసులు.

**నేరం జరిగిన 24 గంటలలో నిందితులను పట్టుబడి చేసి రిమాండ్-డిఎస్పి శివరాం రెడ్డి.**

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** ఇంట్లో ఒంటరిగా వున్న వృద్దురాలిపై దాడి చేసి, రాబరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను నకరేకల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఇంట్లో ఒంటరిగా ఉన్న ఓ వృద్దురాలిపై దాడి చేసి రాబరీ చేసిన

మిగతా 2లో



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండల కేంద్రం, నేలపట్ల గ్రామం లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలోని వరి ధాన్యంతో పాటు ఎలక్ట్రానిక్ వెయింగ్ మెషిన్, తేమ శాతం కొలిచే యంత్రాల పనితీరును పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ... రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ఎక్కడ కూడా దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకే అమ్ముకోవాలని రైతుల కు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని పిఏసిఎస్, పిపిసి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అనంతరం పిఏసిఎస్ సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి కొనుగోలు కేంద్రాలలో ఉన్న పలు సమస్యలను కలెక్టర్ కి తెలియజేశారు. ముఖ్యంగా రవాణా సమస్య ఎక్కువగా ఉన్నదని రైస్ మిల్లుల దగ్గర దిగుమతి రెండు నుంచి మూడు రోజుల సమయం పడుతుండడం వలన అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత డి.ఎస్.ఓ ను ఫోన్ ద్వారా సంప్రదించి రైస్ మిల్లర్ల వద్ద దిగుమతుల గురించి ఆరా తీయగా, స్పందించిన డి.ఎస్.ఓ మిల్లర్ల వద్ద 50 మంది హమాలీలు అందుబాటులో ఉన్నారని, దిగుమతి ప్రక్రియ త్వరగా పూర్తయ్యే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో ఎస్ హరికృష్ణ, ఏఈఓ శంకరయ్య, గిర్కటి నిరంజన్ గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు కురుమ, సంఘ సెక్రటరీ వై రమేష్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవాలయ వార్షికోత్సవం



**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడ, పీరంచెరువు పరిధిలో శ్రీ ఎల్లమ్మ పోచమ్మ, కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజల్లో టింకురెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్‌ముదిరాజ్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# దొంగలను పట్టుకున్న నల్లగొండ పోలీసులు.

(మొదటి పేజీ తరువాయి)

మల్లం నర్సింహా గౌడ్,(పరారీలో ఉన్నాడు), సత్యారం క్రిష్ణ ముదిరాజ్, మామిడి బాలకృష్ణ, ముష్టి వెంకటేష్ యాదవ్ లపై క్రైమ్ నెంబర్ 137/2025, యూ/ఎస్ 309(6), 317(2) బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి, వీరి వద్ద నుండి 3 తులాల బంగారు చైన్, నాలుగు రోల్డ్ గోల్డ్ గాజులు, హోండా యాక్టివా, నేరస్తుల మూడు సెల్ ఫోన్ లు లను రికవరీ చేసినట్లు తెలిపారు.. ఇక వివరాలలోకి వెళ్తే ఈ నెల 17న మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో, నకిరేకల్ పట్టణంలోని విటికాలనీ నందు నివాసం ఉంటున్న, నాగులవంచ లక్ష్మమ్మ (75)వృద్ధురాలిని గుర్తు తెలియని వ్యక్తులు, ఇంట్లోకి చొరబడి ఒంటరిగా వున్న వృద్ధురాలిని కట్టేసి, చేతులతో కొట్టి గాయపరిచి, ఒంటి మీద ఉన్న మూడు తులాల పుస్తెల తాడును, నాలుగు రోల్డ్ గోల్డ్ గాజులను దొంగిలించిన కేసు విషయమై పిర్యాదు రావటంతో, నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ సూచనల మేరకు, నల్లగొండ డిఎస్ పిశివరాంరెడ్డి పర్యవేక్షణలో, నకిరేకల్ సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో, నకిరేకల్ ఎస్ఐ బి.లచ్చిరెడ్డి, శాలిగౌరారం ఎస్ఐ డి.సైదులు, తిప్పర్తి ఎస్ఐ బి.సాయి ప్రశాంత్ లతో మూడు ప్రత్యేక బృందాలతో, వేర్వేరు ప్రదేశాలలో నేరస్తుల కొరకు తనిఖీలు నిర్వహించినట్లు డిఎస్పి తెలిపారు.. ప్రత్యేక బృందాలు నిర్వహించిన వాహన తనిఖీలలో భాగంగా, ఆదివారం సాయంత్రం తిప్పర్తి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద, ఒక హోండా యాక్టివా మోటార్ సైకిల్ పైన వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసు వారిని చూసి తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నించగా, అనుమానం కలిగి, వెంటపడి పట్టుకొని తనిఖీ చేయగా, వారి దగ్గర ఒక పుస్తెల త్రాడు దొరికింది.. తదుపరి విచారణలో సదరు వ్యక్తులు విటికాలని, నకరేకల్ లో ఒక వృద్ధురాలి ఇంట్లోకి వెళ్లి కిరాయికి ఏమైనా రూమ్ ఖాళీగా ఉన్నాయా అని అడుగగా, ఖాళీ లేదని చెప్పడంతో, త్రాగడానికి నీళ్ళు కావాలని అడిగి, సదరు వృద్ధురాలు నీళ్ళు తీసుకొని రావడానికి లోనికి వెళ్ళిన సమయంలో, ఆమె ఇంటి లోనికి చొరబడి, ఆమెను ఒక దుప్పటిని చింపి దానితో, ఆమె మూతిని, కాళ్ళు, చేతులు కట్టివేసి, చేతులతో ఆమె మొఖం పైన పిడి గుద్దులు గుద్ది, ఆమె ఒంటి పైన వున్న ఒక బంగారం చైను, చేతికి వున్న గాజులు (రోల్డ్ గోల్డ్) గుంజుకొని పారిపోయినట్లు తెలిపినారు. వారితో పాటు ఇంకా ఇద్దరు నేరంలో పాల్గొన్నట్లు తెలుపగా, వారిని



పట్టుబడి చేసినట్లు వివరించారు.. వీరితో పాటు ఇంకా ఇద్దరు వ్యక్తులు మల్లం నరసింహ, ముష్టి వెంకటేష్ ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు..తదుపరి విచారణలో సదరు నేరస్తులు తెలంగాణా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పలు దొంగతనం కేసులలో పాల్గొన్నట్లు తెలిసిందన్నారు.. ఏ2 మీద 31కేసులు, ఏ3 మీద 13 కేసులు, ఏ-4 మీద ఒక కేసు, ఉన్నట్లు తేలిందన్నారు..పూర్తి స్థాయిలో విచారించగా ఈ కేసులో ఏ1 మరియు ఏ3 లు గత 6 నెలల క్రితం దొంగతనం కేసులో అరెస్టై, చంచల్ గూడ జైలులో కలుసుకున్నారని, అట్టి సమయంలో ఒంటరిగా ఉన్న ముసలి మహిళల వద్ద గోల్డ్ దొంగతనం చేయాలని నిర్ణయించుకొని, జైలు నుండి విడుదల అయిన తరువాత నకిరేకల్ గ్రామస్తుడు అయిన ఏ-1 రెక్కి నిర్వహించి, ఈ నేరం చేయడానికి సదరు నేరస్తులను పిలిచి, 20 రోజుల క్రితం ఒకసారి వచ్చి రెక్కి నిర్వహించి, నేరం చేయడానికి వీలు కాక తిరిగి వెళ్ళిపోయి, తరువాత వచ్చి పూర్తి స్థాయిలో రెక్కి చేసి ఈ నేరం చేసినట్లు తెలిపారు.. నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి పర్యవేక్షణలో, ఇట్టి దొంగతనం (రాబరి) కేసు నమోదు అయిన 24 గంటల లోపు చేదించి నేరస్తులను పట్టుబడి చేసిన నకిరేకల్ సిఐ రాజశేఖర్, ఎస్ఐలు బి.లచ్చిరెడ్డి, డి.సైదులు, బి.సాయి ప్రశాంత్, సిబ్బంది వై.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రమేష్, సునీల్, రవి, ఫింగర్ ప్రింట్ ఎస్ఐ శివ, పిసి నర్సింహా, హోమ్ గార్డ్ నర్సిరెడ్డి లను, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# చిట్కుల్‌లో కుల బహిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ తాగుతున్న కల్లు గుంజుకొని అవమానించారని బాధితులు తెలిపారు. ఇక అక్కడి నుండి ఎల్లమ్మ కుటుంబ సభ్యుల తొ ఎవరు మాట్లాడ వద్దని, మాట్లాడితే మాట్లాడిన వారికి కూడ అదే తీర్పు వర్తిస్తుందని హుకుం జారీ చేశారు. అయితే ఎల్లమ్మ కుటుంబం సోమవారం కలెక్టర్ కి ఇచ్చిన ఫిర్యాదు లొ కొన్ని సంఘటనలు పొందుపరిచారు. గత సంవత్సరం జూన్ 13 వ తేదీన ఎల్లమ్మ కొడుకు పిల్లల శారీ వేడుకలు జరిపారు. ఆ వేడుకలకు ఎవరు హాజరు కావద్దని కుల పెద్దలు హుకుం జారీ చేసినట్టు బాధితులు తెలిపారు. అయితే కుమార్ స్నేహితుని తండ్రి చనిపోయినప్పుడు పెద్దలకు చేసే క్రమంలో కుమార్ తొ బేగరి హరి టెంట్ హౌస్ సామాను తెచ్చినప్పుడు సహాయం చేశాడని హరిని పిలిచి కుల పెద్దలు రూ.8 వేలు జరిమాన విదించారని పేర్కొన్నారు. అదే గ్రామంలో ఒక రోజు కుమార్ అతని స్నేహితుడు ఎండి. అప్సర్ కలిసి ఫాస్ట్ ఫుడ్ తింటుండగా అక్కడికి మన్నే శేఖర్ అనే యువకుడు వచ్చి ఫాస్ట్ ఫుడ్ తిన్నాడు. ఆ అట్టి విషయాన్ని పరిమళ్లే ప్రవీణ్ అనే వ్యక్తి ఫోన్ లొ వీడియో తీసి కుల పెద్దలకు అందించాడు. అంతే ఆగ్రహించిన కుల పెద్దలు అదే రాత్రి పంచాయతీ పెట్టి మన్నే శేఖర్ కి రూ.10 వేలు జరిమాన విధించారు. అయితే కుమార్ తొ కలిసి కల్లు తాగడని పరికి మల్ల పోషయ్య కి రూ.5 వేలు జరిమాన విధించారు. ఇక్కడ విచిత్ర మేమిటీ అంటే కుమార్, సూరయ్య నీటి గొడవల వల్లే ఈ పంచాయతీ వచ్చింది. అయితే కుమార్, సూరయ్య ఇద్దరు వరుసకు తండ్రి కొడుకులు వారు పొలం కాడ చర్చలు జరుపుకున్నారని సూరయ్యకు రూ.4 వేలు జరిమాన విధించారు. ఇలా వసూళ్లు చేసిన జరిమాన సొమ్ముతో కుల పెద్దలు పూటుగా తాగి తెగ ఎంజాయ్ చేస్తున్నట్టు తెలిసింది. దండుగేసుడే దంచి తాగుడే అన్న తీరుగా ఉంది కుల పెద్దల వ్యవహారం. పశువులు పంటపొలాలు మేశాయని పంచాయతీ పెట్టినప్పుడు కుమార్ మధ్యలో కల్పించుకున్నాడని దాడికి యత్నించారు. ఇట్టి విషయాన్ని ఈ నెల 14 వ తేదీన చిలప్ చెడ్ పోలీసులకు పిర్యాదు చేశామని బాధితులు తెలిపారు. అయిన పోలీసులు ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు తెలిపారు. అయితే తమ కుటుంబాన్ని కులం నుండి బహిష్కరించి అనేక అవమానాలకు గురి చేస్తున్న కుల పెద్దలు బేగరి నాగయ్య, కామగాళ్ల కిష్టయ్య, గొలుసుగారి సుధాకర్, మల్లేవారి శంకరయ్య, పల్లె లక్ష్మమ్మ ల పై చర్యలు తీసుకోవాలని బాధితులు కలెక్టర్ ని కోరారు.

## టీయూడబ్ల్యూజే ( హెచ్ - 143 ) మండల నూతన కమిటీ ఎన్నిక



**చండూరు, క్రైమ్ మిర్రర్ :** టీయూడబ్ల్యూజే ( హెచ్ - 143 ) సంఘం చండూరు మండల నూతన కమిటీని ఆ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు సతీష్ గౌడ్ అధ్యక్షతన చండూరు మండల కేంద్రంలోని స్థానిక సాయి దుర్గా కాంప్లెక్స్ లో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా బోయపల్లి రమేష్ గౌడ్ ( దిశ ), ప్రధాన కార్యదర్శి గా ఆడెపు పరమేశ్ ( మహా న్యూస్ ), ఉపాధ్యక్షుడు గా చినపాక శ్రీను ( రాజ్ న్యూస్ ) లను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ ఆదేశాల మేరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కాగా పూర్తి స్థాయి కమిటీని అతి త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు సతీష్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ తండు. సాగర్ గౌడ్ ( క్రైం మిర్రర్ ), వరికుప్పల సురేష్( నమస్తే తెలంగాణ ), కురుపాటి శ్రవణ్ కుమార్( 10 టీవీ ), పిట్టల రాంబాబు ( టీ న్యూస్ ), కొత్త గంగాధర్ గౌడ్ ( 6 టీవీ ), వి. భగవంతం ( బీ ఆర్ కే న్యూస్ ), వెంకన్న ( 99 టీవీ ), కళ్యాం సురేందర్ రెడ్డి ( మీ న్యూస్ ), అబ్బనబోయిన రవి ( ప్రజా జ్యోతి ), గంజి రాము ( తారక ), ఇరిగి సుధాకర్ ( ప్రజా ప్రతిభ ), సంకబుడ్డి శంకర్( సత్యనిష్ఠ ), అన్నెపర్తి మల్లేష్ ( మనం ), మొగుదాల శేఖర్ గౌడ్ ( మెట్రో 6 ), కల్లెట్ల శంకర్( ప్రజా సాక్షి ) తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

**చండూరు, క్రైమ్ మిర్రర్ :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 2, 01,500 విలువైన చెక్కులను సోమవారం చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద కాంగ్రెస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ లబ్ది దారులు పాలకూరి దివ్య ( రూ. 15,500 ), మర్రి రామస్వామి ( రూ. 16,000 ), కె. శోభ ( రూ. 50,000 ), నెల్లూరు శ్రీనివాసులు ( రూ. 60,000 ), చిలుకూరు మల్లేష్ ( రూ. 60,000 ) లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దోటి. సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు మంచుకొండ సంజయ్, సంకోజు బ్రాహ్మం, ముజ్జు, భూతరాజు వేణు, గందూరి జనార్దన్, బీమనపల్లి శేఖర్ గౌడ్, పున్న దర్మేందర్ , కల్లెట్ల మారయ్య, గజ్జల కృష్ణారెడ్డి, ఖలీల్, జూలూరు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చదువు కోసం దరఖాస్తులు ప్రారంభం

**- కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ కోర్స్ ప్రారంభం**



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం గుండాల నందు 2025 - 26 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్య ప్రథమ సంవత్సరము ఒకేషనల్ గ్రూప్ - అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ కోర్సు ప్రారంభిస్తున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి తెలిపారు ఈ గ్రూపులో 40 సీట్లు ఉన్నాయి అలాగే ఆరో తరగతి నందు 40 సీట్లు ఉన్నాయని అడ్మిషన్ల కొరకు విద్యార్థుల తల్లిదండ్రులు కేజీబీవీ జూనియర్ కళాశాల గుండాలను సంప్రదించాలని తెలిపారు

## తిరంగ యాత్రను జయప్రదం చేయండి

**- బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం**



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** భువనగిరిలో రేపు జరగబోయే తిరంగా యాత్రను పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి గుజ్జ నరసయ్య కోరారు సోమవారం గుండాల బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పహాల్గం దాడి తర్వాత దాయాది దేశమైన పాకిస్తాన్ పై భారత సైనికుల విరోచిత పోరాటం పై సంఘీభావంగా దేశమంతటా తిరంగా ర్యాలీ చేపట్టనున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించే తిరంగా యాత్రకు మాజీ మంత్రి. ఎంపీ ఈటెల రాజేందర్ హాజరుకానున్నారు గుండాల మండల పరిధిలోని ప్రతి గ్రామ నుండి ఈ యాత్రకు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పింగళి విజయ రెడ్డి మచ్చ వివాకర్ రెడ్డి వెంపటి సురేష్ కప్పరి నాగిరెడ్డి ఏనుగు జితేందర్ రెడ్డి పోచం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం

**సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి**



**క్రైమ్ మిర్రర్, వలిగొండ:**
భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన పుచ్చలపల్లి సుందరయ్య జీవితాంతం పేదలు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, పేద ప్రజల కోసం పనిచేసిన గొప్ప మహనీయుడని ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన పుచ్చలపల్లి సుందరయ్య ఉత్తమ పార్లమెంట్ సభ్యునిగా సైకిల్ పై వెళ్లి రాజకీయాల్లో అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప నాయకుడన్నారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో బాల్య దశలోనే పోరాటాలకు ఉత్తేజితులై కమ్యూనిస్టు పార్టీలో చేరి దక్షిణ భారతదేశంలో సిపిఎం నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని సిపిఎం మొదటి జాతీయ కార్యదర్శిగా పనిచేశారని ఎంపీ, ఎమ్మెల్యేగా పార్లమెంటు, అసెంబ్లీలో చట్టసభలకు వన్నెతెచ్చిన రాజకీయ సిద్ధాంతకర్త అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కలుకూరి రామచంద్రర్, పట్టణ శాఖ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు కొండూరు సత్తయ్య, శీలం ఇందిర, మాదుగుల వెంకటేశం, మైసొల్ల నరేందర్, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల 11వ మహాసభ విజయవంతం చేయాలి

**-జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ హసన్ షేక్ జానీమియా**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల మహాసభ ఈనెల 22న ఖమ్మం నగరంలోని టిటిడిసి హవేలీ రెస్టారెంట్ ఎదురుగా నందు గల హాల్లో జరగనుందని సభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ హసన్ జిల్లా కార్యదర్శి షేక్ జానీ మియా పిలుపునిచ్చారు. సోమవారం సంఘ కార్యాలయంలో సంఘం 11వ మహాసభ పై నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు ఈ సభకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో పాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంఘ రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారని పేర్కొన్నారు సమావేశం సందర్భంగా గత సంవత్సరం ప్రగతి నివేదిక భవిష్యత్ కార్యక్రమంతో పాటు పలు తీర్మానాలు చేస్తామన్నారు తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంక్షేమం ప్రధాన తీయంగా మనం సంఘటితంగా సమస్యల సాధన పై ఉద్యమిస్తూ ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు వ్యవస్థాపకులు షేక్ నజీరుద్దీన్ జిల్లా నాయకులు ఖాసీం ఆశ చాంద్ పాషా మొహమ్మద్ అష్రఫ్ శ్రీరామ్ గిరి జానీ అమీర్ ఇసాక్ మన్సూర్ అలీ తదితరులు పాల్గొన్నారు.





## సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** సమ సమాజ నిర్మాణమే జీవిత లక్ష్యంగా, జీవితాంతం కృషి చేసిన మహా నేత కా, పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో సోమవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో జరిపిన సుందరయ్య వర్ధంతి సభకు వారు హాజరై మాట్లాడారు. ప్రజలే ప్రాణంగా ,నిరంతరం అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం, సైకిల్ మీదనే చట్టసభలకు వెళ్లిన ప్రజానాయకుడు సుందరయ్య, రేపటి తరానికి ఒక స్ఫూర్తి అని అన్నారు. కూలి పెంపు కోసం, భూ పంపిణీ కోసం తిరుగుబాటు చేసిన అరుణశిఖరం సుందరయ్య జీవితం, నేటి తరానికి ఆదర్శమని చెప్పారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఆరూరి శ్రీను, బొబ్బలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, పంది నరేష్,అక్కెనపల్లి నాగయ్య ,బొడ్డు బాబురావు ,చొప్పరి మల్లేశం,దేశబోయిన లింగస్వామి, గాదె ఎల్లేష్,నలపరాజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద యువతి పెళ్లికి పుస్తె మెట్టెలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి

**రామన్నపేట క్రైమ్ మిర్రర్ :** రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నిరుపేద యువతి పెళ్లికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి ఆర్థికంగా సాయం చేసి దాతృత్వం చాటుకున్నాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు నోముల కృష్ణ చెల్లెలు పుష్పలత అనే యువతికి పెళ్లి నిశ్చయమైంది. నిరుపేద కావడంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కందిమల్ల గోపాల్ రెడ్డి సహాయం చేసేందుకు ముందుకొచ్చాడు. శ్రీ సాయిరామ ఫంక్షన్ హాల్ రామన్నపేట లో జరిగిన వివాహంలో పాల్గొని పెళ్లి కుమార్తె పుష్పలత కు పుస్తె మెట్టెలు, పెళ్లి చీరను అందజేశారు. నిరుపేద కుటుంబానికి సహాయం చేసిన కందిమల్ల గోపాల్ రెడ్డి ని పెళ్లి కుమార్తె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శివ,నోముల స్వామి, చిప్పలపల్లి స్వామి, నోముల శివ,చిప్పలపల్లి ఉపేందర్,సుర్వి శివ, నోముల శంకర్,నోముల అశోక్ తదితరులు పాల్గొన్నారు



# రేపటి ప్రజాప్రతినిధి... ఈ పట్టువదలని పట్టాభి



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయల్లో మెరుపు వేగంతో వెలిగిపోతున్న ఒక యువ నాయకుడు %-% పట్టాభి తనదైన శైలిలో ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేస్తున్నాడు. తన అభిమాన నాయకుడు...రెండు తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితుడు, హ్యాట్రిక్ ఎమ్మెల్యే, అందరి అభిమాన నాయకుడు, పిలిస్తే పలికే నాయకుడు, మీకోసం నేను వున్నాను... అనే నాయకుడు సండ్ర వెంకట వీరయ్య అడుగు జాడల్లో అడుగులు వేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన కొద్దిపాటి కాలంలోనే తన అభిమాన శ్రేణిని నిర్మించుకోవడమేగాక, ప్రత్యర్థి పార్టీ వాళ్లకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయ్యే స్థాయి లో ప్రజల మద్దతును సంపాదించడమంటే సామాన్యమైన విషయం కాదు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం నుంచి తనను కాపాడినది ప్రజల దీవెనలే అని పట్టాభి చెప్పడం మనసును తాకే మాట. "ఇంత మంది ప్రజలు నన్ను ఆశీర్వదిస్తున్నారు, అభిమానిస్తున్నారు, ప్రేమిస్తున్నారు కాబట్టే నేను ఈ రోజు ఇలా ఉన్నాను అని ఆయన చెప్పిన మాటలు ఒక నాయకుడిలో ఉండాల్సిన వినమ్రతకు నిదర్శనం. తెలంగాణలో మే నెల వేడి ఎంత వున్నా, ఖమ్మం జిల్లాలో మాత్రం పట్టాభి హాట్ టాపిక్ గా మారడం విశేషం. దేవరపల్లి నాగప్రసాద్ వారసుడిగా లింగాల గ్రామానికి చెందిన పట్టాభి, ఇప్పుడే తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన కొద్ది నెలలోనే ఆయనకు ప్రజల్లోని ఆదరణ చూసి చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. కల్లూరు మండలంలో చర్చలు ఒక్కటే... "ఈ యువకుడు రేపటి మనకు కాబోయే ప్రజా ప్రతినిధి నా !" అని. పట్టాభి యువతను చైతన్య పరుస్తున్నాడు, యువత రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉండాలో పట్టాభి ఒక ఉదాహరణ. మాటలకంటే చేతలే మిన్న అన్న తత్వాన్ని పాటిస్తూ, నియోజకవర్గంలో తన సొంత గుర్తింపును ఏర్పరచు కుంటున్నాడు. సత్తుపల్లి నియోజకవర్గంలో జలగం, తుమ్మల, సండ్ర వెంకట వీరయ్య మరియు పొంగులేటి వంటి బలమైన నాయకుల తర్వాత ఇలాంటి క్రేజ్ సంపాదించే అవకాశం ఉన్నవారిలో పట్టాభి పేరు ముందుంటుందని స్థానికులు భావిస్తున్నారు. ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యలపై అవగాహనతో, ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు అడుగులు వేస్తున్న యువ నాయకుడు పట్టాభి. తనకంటూ కేడర్ నిర్మించుకోవడంలో పట్టాభి చూపిస్తున్న చాతుర్యం, సోషల్ మీడియా నుండి ప్రజా సమావేశాల వరకు ప్రతి స్థాయిలో తన ప్రభావాన్ని చాటుకుంటూ వెళ్తున్న తీరు ప్రత్యేకంగా చెప్పుకోదగ్గది. ప్రజాబంధువు సండ్ర వెంకట వీరయ్య వలే, ఆయన ఆలోచనలకు అనుగుణంగా పాలకులతో గళమెత్తి మాట్లాడే ధైర్యం, అధికారులను ఒత్తిడిపెట్టి సమస్య పరిష్కరించే శ్రమ, అణకువ, వినయం, ప్రజల పట్ల నిజమైన ప్రేమ అన్నీ పట్టాభిలో ఉన్నాయి. ఎప్పుడు ప్రజల మధ్యే ఉండాలి అన్నది పట్టాభి లక్ష్యం, ప్రజలకు సేవ చేయటమే తన పరమావధి అని మాటల్లో స్పష్టంగా తెలుస్తోంది. అధికారాల్లో లేకున్నా అధికారినే మించి పని చేయగల సత్తా పట్టాభిలో ఉంది. లింగాల గ్రామం నుంచి ప్రారంభమైన ఈ ప్రజా ప్రస్థానం, ఇప్పుడు ఖమ్మం జిల్లా దాటిపోయి ఓ నవ శకానికి బీజం వేసింది. పట్టాభి అనేవాడు ఒక వ్యక్తి కాదు... ప్రజాసేవకు పట్టు వదలని విక్రమార్కుడు. అతని సంకల్పం ప్రజల కోసం... అతని గమ్యం అభివృద్ధి కోసం, తన ప్రజల బాగు కోసమే తన ప్రతి అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నాడు. ప్రస్తుత రాజకీయాల్లో ఒక యువనేత ఎలా ఉండాలో ఆయనను చూసి నేర్చుకోవాలి. రాజకీయాల్లోకి వచ్చేవారు 'పదవి కోసం కాదు, బాధ్యత కోసం రావాలి' అన్న మాటలు పట్టాభిని చూస్తే నిజమవుతున్నాయని చెప్పగలం. ముందు కాలంలో మరింత ప్రజాసేవలో, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి తన నాయకత్వాన్ని చాటే నాయకుడిగా పట్టాభి ఎదుగుతాడన్న నమ్మకం ప్రజల్లో ఉంది. ట్రబుల్ షూటర్ %ఁ% యువత అండ దండలతో 'ఆర్' నూరు అయినా రాజకీయాల్లో 'కే'క పుట్టిస్తున్నా పట్టాభి ఖమ్మం జిల్లాకు ఓ కొత్త నాయకుడి రూపంలో వెలుగొందుతూ, రేపటి ప్రజాప్రతినిధిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతాడనే ఆశాభావం %-% ప్రతి చర్చలో వినిపిస్తున్నది. ఇది ప్రారంభం మాత్రమే, ప్రజల ఆశీస్సులు ఉంటే, ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో ఎన్ని 'ఆటు పోట్లు' అడ్డొచ్చిన ఈ పట్టాభి దూసుకుపోతాడు అనుటలో సందేహం లేదు.

# ఆర్ఎంపీ లపై దాడులను వెంటనే ఆపాలి.



**చండూరు, క్రైమ్ మిర్రర్ :** గ్రామీణ ప్రాంత వైద్యుల (ఆర్ఎంపీ ) పై నేషనల్ మెడికల్ కమిషన్ ( ఎన్ఎంసీ ) చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని సీపీఐ నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం చండూరు మండల కేంద్రంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ఎంతో కాలం నుండి సేవ చేస్తూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్య పరిరక్షణకు తమ వంతుగా కృషి చేస్తూ జీవనోపాధి పొందుతున్న గ్రామీణ వైద్యుల పై నేషనల్ మెడికల్ కమిషన్ చేపడుతున్న అక్రమ దాడులను తక్షణమే నిలిపివేయాలని, అదేవిధంగా గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి, గుర్తింపు కార్డులను జారీ చేయాలని కోరారు. లేనిపక్షంలో నల్గొండ జిల్లాలోని ఆర్ఎంపీ లను సమీకరించి పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, బరిగెల వెంకటేష్, బండమీది వెంకన్న, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి నూతన ఎస్సైగా ఎం.రామ్మూర్తి



**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** ఉన్నత అధికారుల ఉత్తర్వుల ప్రకారం చింతపల్లి ఎస్ఐ గా విధులు నిర్వహించిన యాదయ్య బదిలీ అయ్యారు.. ఆయన స్థానంలో ఎం.రామ్మూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, శాంతి భద్రతలకు విగాతం కలిగిస్తే, ఎంతటి వారినైనా ఉపేక్షించనని ఆయన అన్నారు.. మండలంలో డ్రగ్స్, బెట్టింగ్, నాటుసారా, ఇల్లీగల్ దందాలు ఎవరు చేసినా చట్టపరమైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.. ప్రజలకు అన్ని విధాలుగా ఉద్యోగ రీత్యా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా అన్నారు.. నూతన ఎస్ఐ రామ్మూర్తి కి ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు..

## పిఏసిఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**వెలిమినేడు పిఎసిఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వినతి పత్రం**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఈరోజు నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి వెలిమినేడు పిఏసిఎస్ పరిధిలోని పెద్ద కాపర్తి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు జరుగుతున్న అన్యాయం గురించి ఒకే రకమైన ధాన్యానికి ఒకరికి 'ఏ' ,గ్రేడ్ క్వింటాలు కు 2320/-లు మరొకరికి 'బి' గ్రేడ్ 2300/-ల తో పాటు అదనంగా క్వింటాల్ కు 3 కిలోల నుండి 5 కిలోల వరకు తరుగు అధికంగా తీస్తూ వెన్ను వెంటనే రసీదులు రైతులకు ఇవ్వకుండా మోసం చేస్తున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపించి. వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన రైతులను ఆదుకొని సరియైన మద్దతు ధర కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ ఈరోజు గ్రీవెన్స్ డే లో కలెక్టర్ వినతి అందించి విజ్ఞప్తి చేయడం జరిగింది.

## విద్యుత్ ప్రమాదంతో వ్యక్తి మృతి



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన ఎడ్ల రాజు అనే వ్యక్తి స్థానిక బీసీ కాలనీ దగ్గర్లోని ట్రాన్స్ఫార్మర్ వద్ద సోమవారం విద్యుత్ ప్రమాదంతో మృతి చెందాడు. ఇతనికి భార్య కూతురు ఉన్నారు. గత నాలుగు రోజుల క్రితం పొలాల్లోని విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వల్ల విద్యుత్ తీగలకుతగిలి మూడు గేదలు మృతి చెందిన విషయం తెలిసిందే. వ్యక్తి మృతి చెందడం లాంటి ఘటనలు జరగడానికి ప్రధాన కారణం విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు అభిప్రాయ పడుతున్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ అధికారుల పైన ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.


# గుజ్జ,మల్లారెడ్డిగూడెం టీడీపి గ్రామ శాఖలు ఎన్నిక



**సంస్థాన్ నారాయణపుర్,మే 19(క్రైమ్ మిర్రర్):** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని గుజ్జ, మల్లారెడ్డిగూడెం గ్రామాలలో నారాయణపుర్ మండల అడ్ హక్ కమిటీ సభ్యులు శ్రీపతి రామ్ రెడ్డి, కుందారపు యాదయ్య ,అవ్వారి సుబ్బారావు, కొలను వేణుగోపాల్ రెడ్డి, మైల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. గుజ్జ గ్రామ శాఖ అధ్యక్షుడిగా నర్రి నరసింహ, ఉపాధ్యక్షుడు ఎన్న సత్తిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఎర్ర మహేష్ ,కార్యనిర్వాహక కార్యదర్శులు ఎర్ర లింగస్వామి ,ఎర్ర మల్లయ్య ,దోటి సుధాకర్ కార్యదర్శులు పోలోజు అంజయ్య ,బొల్లం నరసింహ, గోపరాజు శేఖర్ కోశాధికారి కుకుడాల గోవర్ధన్ రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. మల్లారెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడిగా కడ్తాల స్వామి, ఉపాధ్యక్షుడు బొంగు రాజు, ప్రధాన కార్యదర్శి తోటకూరి పాండు, కార్యనిర్వాహక కార్యదర్శులు కొంపల్లి జంగయ్య, కొంపల్లి అశోక్, తోటకూరి శంకరయ్య, కార్యదర్శులు తండా జంగయ్య, కడ్తాల గాలయ్య ,కొంపల్లి శ్రీను కోశాధికారి భారతరాజు అంజయ్య ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు రాపోలు నరసింహ, సీనియర్ నాయకులు బడుగు లక్ష్మయ్య విచ్చేసి నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీలను అభినందిస్తూ గ్రామాలలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి పార్టీకి పూర్వ వైభవం తేవాలని సూచించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని

**చౌటుప్పల్,మే 19(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న 250 గజాల ఇంటి స్థలాలను ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారులు నేడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము 2009 లో ఎగిసిపడిన మహత్తర మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, అనేక పోరాట కార్యక్రమాలను తీసుకొని చౌటుప్పల్ కేంద్రంలో ముందుండి ఉద్యమాన్ని నడిపించాము. చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో నిరాహారదీక్ష దీక్షలు, ఆమరణ నిరాహారదీక్షలతో పాటు రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలలైనటువంటి హైవేపై ధర్నాలు, సడక్ బంద్, వంటావార్పు, మానవహారం, సకలజనుల సమ్మె మొదలైన కార్యక్రమాలను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చేపట్టి, అనేక లాఠీచార్జిలను ఎదుర్కొన్నాము. ఈ సందర్భంగానే అనేక కేసులకు గురై, కొందరం రౌడీషీటర్ కేసులను కూడా ఎదుర్కొన్నాము. కేసుల ఫలితంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జైలుకు వెళ్లిన మొట్టమొదటి విద్యార్థి జేఏసీ నాయకులంగా నిలిచామని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని, అందుకోసం ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లును నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరం గడిచిపోయినా గాని, ఉద్యమకారుల ఊసే ఎత్తడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో అనేక అవమానాలకు, ఆర్థిక ఇబ్బందులకు



గురై ఉద్యమాన్ని ముందుకు నడిపించాము. ఆ సమయంలో నమోదైన కేసులకు ఒక్కొక్కరం 10 నుండి 12 సం,, రాలు కేసుల చుట్టూ తిరిగడం వల్ల ఆరోగ్యం దెబ్బతిని, మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా పూర్తిగా నష్టపోయామని అన్నారు. కావున ప్రభుత్వం ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం

1. ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలాన్ని ఇచ్చి, ఇల్లు నిర్మాణానికి 10 లక్షల రూ,,లను మంజూరు చేసేటట్లుగా, ఒక జి.%ూ% తీసుకురావాలి.
2. అదేవిధంగా అర్హత వున్న ఉద్యమకారులకు ఉద్యోగాలలో ఒక 5 శాతం రిజర్వేషన్ కేటాయించాలి.
3. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులను ఇచ్చి అన్ని పథకాలలో రాయితీ కల్పించాలి. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాటను అతి త్వరగా నెరవేర్చాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఉప్పు కృష్ణ, కట్టెల లింగస్వామి, గుంటోజు ఆంజనేయ చారి, గరిశె మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్ ను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు రహీమ్ షరీఫ్



**సంస్థాన్ నారాయణపుర్, మే 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో నూతన హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్ ఓనర్ జనగాం గ్రామానికి చెందిన బొంగు నవీన్ గౌడ్ నూతన హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్‌ను ప్రారంభించడం జరిగింది. డైరీ పార్లర్ ను కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ సందర్శించి హెరిటేజ్‌లస్సీ కొనుగోలు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీ లో లభించే పాలు, పెరుగు, లస్సీ మొదలైన పానీయాలు మంచి రుచితో పాటు నాన్యతమైనదవి అని అన్నారు.బొంగు నవీన్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు లాగ సాగాలి అని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,బొంగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నూతన మండల కమిటీని ప్రకటించిన మండల పార్టీ అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్


**సంస్థాన్ నారాయణపుర్, మే 19(క్రైమ్ మిర్రర్):** బీజేపీ జిల్లా శాఖ ఆదేశాలమేరకు సోమవారం సంస్థాన్ నారాయణపుర్ మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ నూతన మండల కమిటీని ప్రకటించడం జరిగింది ఉపాధ్యక్షులుగా: సంపతి సుధాకర్ రెడ్డి,కట్కూరి లక్ష్మి వెంకటేష్ గౌడ్,ఎలిజాల శ్రీను, సుర్వి వెంకటేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శులుగా: బండమీది కిరణ్ ముదిరాజ్, చిలివేరు వెంకటేష్ కార్యదర్శులుగా: జక్కర్తి నర్సింహా ముదిరాజ్, నర్రి లక్ష్మినర్సింహా, జర్పుల వినోద్ కుమార్, కోదూరు బీరయ్య కోశాధికారిగా: సూరపల్లి సరిత జవహర్ కార్యవర్గ సభ్యులుగా: ముక్కర్ల లింగస్వామి యాదవ్,సుర్వి గాలయ్య,చింతల గణేష్ గౌడ్,సామ వెంకట్ రెడ్డి,చిరగొని వెంకటేశం,గుండెపంగ బుచ్చమ్మ,పోలోజు చెన్నయ్య,మండలోజు పద్మాచారి,బూస ర్యూప్సీ,కొర్ర సురేందర్ నాయక్,కొర్ర రాజేష్,అంతటి సురేష్ గౌడ్,ఆనందపు నాగరాజు,పసుల శివకుమార్ గౌడ్,మద్ది సంజీవ,కరంటోతు రమేష్ నాయక్, నకిరేకంటి నరసింహ, మేగావత్ నియమించడం జరిగింది.



## ఇందిరమ్మ ఇండ్ల కొరకు కోలన్ హన్మంత్ రెడ్డి ని కలిసినా మైనారిటీ నాయకులు

**కుత్బుల్లాపూర్, మే 19 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాజులరామారం డివిజన్ పరిధిలోని రుడా మేస్త్రి నగర్ నిరుపేద మైనారిటీ నాయకులు కైసర్ నగర్లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కొరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించుకున్నారు. వెంటనే సానుకూలంగా స్పందించి అతి త్వరలో అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మైనారిటీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియ దళిత సేన అధ్యక్షులు డా. అవిజే జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఎండి అజమ్, రహీమ్, ఖలీమ్, మైనారిటీ నాయకులు సుల్తాన్ మీర్జా, కయ్యుమ్, రాకేష్, ఆఫీజ్, ముస్తఫా, షాహిన్ బేగమ్ తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



**చౌటుప్పల్, మే 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ గ్రామానికి చెందిన చిలువేరు నరసింహ- జంగమ్మ దంపతుల కుమారుడు సాయికుమార్ నిశ్చితార్థ కార్యక్రమం చౌటుప్పల్, ఎం.ఎస్ గార్డెన్స్ లో వారి నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే నూతన వధూవరులని ద్దరినీ ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచకొండ రవి, కొండ గిరి గౌడ్, ఉప్పు కృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

## కురుమల స్మశాన వాటికల అభివృద్ధి కోసం కృషి చేస్తా

**బాలానగర్, మే 19 (క్రైమ్ మిర్రర్) :** కురుమ కులస్తుల స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ శివాలయం నగర్ సమీపంలో ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాలో కురుమ కులస్తులకు సంబంధించిన స్మశాన వాటిక కొరకు స్మశాన వాటిక అభివృద్ధి కొరకు రూ. 31 లక్షల నిధులతో సోమవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానిక కుర్మ కులస్తుల పెద్దలతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ మేరకు కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ గత రెండు నెలల కింద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డివిజన్లోని అన్ని స్మశాన వాటికలు సందర్శించి దానిలో మిగిలి ఉన్న పనుల ఏర్పాటు కొరకు అంచనాలు తయారు చేసి రూ.31 లక్షల నిధులు మంజూరు చేపించారు. అందులో భాగంగా సోమవారం పనులు ప్రారంభించారు.

## హొప్ ఆఫ్ హంగర్ సంస్థ నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందించడం అభినందనీయం

**కూకట్ పల్లి, మే 19 (క్రైమ్ మిర్రర్) :** హొప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా డివిజన్ పరిధిలో ఉన్న వృద్ధ నిరుపేద మహిళలకు బియ్యము, నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హొప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు, వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. మా డివిజన్ లో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని కాబట్టి అటువంటి వారిలో ఒంటరిగా జీవిస్తూ నిరుపేదలైన వృద్ధ మహిళలను ఎంపికచేసి వారికి బియ్యం, కిరాణా సరుకులు అందించడం జరిగిందని అన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ, సమాజసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో బృందంగా ఏర్పడి ఎంతోమంది పేదవారి బ్రతుకుల్లో వెలుగులు నింపుతున్న హొప్ ఆఫ్ హంగర్ సంస్థ రానున్న రోజుల్లో కూడా ఇంకా ఎక్కువ మంది పేదవారికి




సహాయసహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో షౌకత్ అలీ మున్నా, వెంకటేశ్వరావు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీ, రక్తదానంతో సుందరయ్యకు ఘన నివాళి

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ మే 19:** ప్రఖ్యాత కమ్యూనిస్టు నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈదులగూడెం వద్ద ఉన్న సుందరయ్య విగ్రహానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు పారేపల్లి సత్యనారాయణరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఈదులగూడెం నుండి రాజీవ్ చౌక్ మీదుగా సిపిఎం కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాలీ అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 35 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ, ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ సుందరయ్య చిన్ననాటి నుండే పేదల కోసం ఉద్యమాలు చేపట్టారని, కమ్యూనిస్టు ఉద్యమానికి దక్షిణ భారతదేశంలో పునాది వేశారని తెలిపారు. ప్రజాసమస్యలను పార్లమెంటులో గట్టిగా వినిపించిన నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. జ్యోతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మువ్వ రామారావు మాట్లాడుతూ, సుందరయ్య కమ్యూనిస్టు ఉద్యమానికి జీవం పోసిన మహానేత అని, ఓట్లు, సీట్లు కాకుండా ప్రజల సమస్యలే కమ్యూనిస్టులకు ప్రాధాన్యమని అన్నారు. పేదలు



ఉన్నంతవరకూ కమ్యూనిస్టు పార్టీ అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సిపిఎం పట్టణం ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, రేమిడాల పరశురాములు, వరలక్ష్మి చౌగాని సీతారాములు, వినోద్ నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, అయూబ్, కోడిరెక్క మల్లయ్య, నాయకులు ఎండీ అంజద్, దేశిరంనాయక్, అరుణ, గోవర్ధన, ఊర్మిళ, సైదమ్మ, పాపిరెడ్డి, గుణగంటి రామచంద్ర, పిల్లుట్ల సైదులు, శ్రీనివాస్, కందుకూరి రమేష్, దవెంకటేశ్వరు, కొంరెడ్డి వెంకట్ రెడ్డి, బాబునాయక్, పాతని శ్రీనివాస్, జగన్ నాయక్, సైదానాయక్, వదూద్, చారి, కృష్ణయ్య, దేవయ్య పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

### పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్

**కూకట్ పల్లి, మే 19 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని మూడో రోడ్డు లోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో సోమవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఇక్కడ జరిగిన పూర్ణ హొమం ఇతర పూజా కార్యక్రమాలలో రమేష్ పాల్గొని నిర్వాహకులను అభినందించారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు ఎల్లారెడ్డి, ఎమ్మెస్ ఎన్ రాజు, నాయకులు ప్రవీణ్, నితీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## బాలానగర్ లో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలి

### అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, మే 19 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లోని పంచవతి అపార్ట్మెంట్ వాసులు డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లడం లేదని, అలాగే రానున్న వర్షాకాలన్ని దృష్టి లో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ లైన్ క్లియర్ చేయాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అధికారులతో కలిసి ఆయా ప్రాంతంలో పర్యటించారు. ఈ నేపథ్యంలో డివిజన్ పరిధిలోని పంచవతి అపార్ట్మెంట్ వాసులకు రానున్న వర్షాకాలంలో వరద నీరు లోతట్టు ప్రాంతాల్లోకి రాకుండా సంబందిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ ఆషా, అసిస్టెంట్ ఏఈ కవిత, వర్క్ ఇన్స్పెక్టర్ రాములుతో పాటు స్థానికులు వెంకట్ రెడ్డి, దేవులపల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ హస్తకళలు అద్భుతం





బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గానేత్ విన్ ఓవెన్

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: భారతీయ హస్తకళలు అద్భుతమైనవని బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గానేత్ విన్ ఓవెన్ ప్రశంసించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కులోని మిమి క్రాఫ్ట్ హస్తకళల కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. అక్కడ గిరిజన కళతో తయారుచేసిన అలంకరణ వస్తువులను పరిశీలించారు. ప్రాచీనమైన "బాతిక్ " పద్ధతిలో వస్త్రాలకు మైనాన్ని పూసి వివిధ రకాల ఆకృతులతో రంగులు అద్ది ఫ్యాషన్ వస్త్రాలు తయారుచేసే పద్ధతిని తిలకించారు. భారతీయులు పూర్వకాలం నాటి పద్ధతిలో పత్తితో నేసిన నూలు పై టై అండ్ డై, స్క్రీన్, బ్లాక్ ప్రింటింగ్ చేసి చీరలు, డ్రెస్ మెటీరియల్ తయారు చేస్తున్న హస్త కళాకారుల పనితనాన్ని పరిశీలించారు. తాను స్వయంగా బ్లాక్ ను చేత పట్టుకొని రంగులో ముంచి వస్త్రం పై ప్రింటింగ్ చేసి భారతీయ హస్తకళల పై తన అభిమానాన్ని చాటుకున్నారు. హస్త కళాకారులను, ప్రాచీన హస్తకళల కు గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తున్న కృష్ణమూర్తి, పుష్పలత లను ఆయన అభినందించారు. భారతీయ హస్తకళల గురించి తనకు పరిచయం చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా మిమి క్రాఫ్ట్ నిర్వాహకుడు, ఫ్యాషన్ డిజైనర్ కే. కృష్ణమూర్తి మాట్లాడుతూ... భారతీయ హస్త కళలు ఎంతో ప్రాచీనమైనవని, విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందాయని తెలిపారు. యాంత్రికరణ, పారిశ్రామికీకరణ పెరిగినా కూడా ఈ భారతీయ హస్తకళలకు గౌరవం పెంచేందుకు, ఇవి అంతరించిపోకుండా కాపాడేందుకు ప్రాచీనతకు, ఆధునికతను జోడించి తన వంతు కృషి చేస్తున్నట్టు చెప్పారు. మిమి క్రాఫ్ట్ నిర్వాహకురాలు పుష్పలత బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ ను హస్తకళ శాలువాతో సన్మానించారు.



## హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపుర్, మే 19(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం కేంద్రంలో నూతన హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్ ను జనగాం గ్రామానికి చెందిన బొంగు నవీన్ గౌడ్ ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎపూరి సతీష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,నోముల మాధవరెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ ,బొంగు రమేష్,ప్రభుత్వ ఉపాధ్యాయులు బోద్రబోయిన నర్సింహ, మంచాల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల నిమిత్తం ట్రాఫిక్ మళ్లింపు







గండిపేట్(క్రైం మిర్రర్): ఆరాంఘర్ వద్ద రైల్వే వంతెన కింద సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఈ నెల 19వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నాయని వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్ తెలిపారు. సోమవారం ఈ రోడ్డు పనుల నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు పై బారికేడ్‌లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గానగర్ నుంచి ఆరాంఘర్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను మే 19వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 15 రోజుల పాటు కాటేదాన్ ఓకేఆర్ ద్వారా మళ్లిస్తామన్నారు. సాధారణ ప్రజలు, వాహనదారులు ఈ విషయాన్ని అర్థం చేసుకోని ట్రాఫిక్ సజావుగా సాగేలా ట్రాఫిక్ పోలీసులతో సహకరించాలని కోరారు.



## సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ రిసోర్స్ పార్క్ పరిశీలించిన కమిషనర్ శరత్‌చంద్ర







గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు సాలిడ్‌వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్క్ కొత్వాల్‌గూడలో డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్, కంపోస్టు తయారీ ప్రక్రియను కమీషనర్ శరత్‌చంద్ర పరిశీలించారు. ప్రతి ఇంట్లో నుంచి సేకరించిన రోజు వారి చెత్తలో వచ్చిన పోడి చెత్తను రీసైకిల్ చేసి రీ యూస్ చేయాలని, తడి చెత్తతో కంపోస్టు తయారు చేసి మొక్కలకు సెంద్రియా ఎరువుగా ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు నరేందర్, రాము తదితరులున్నారు.




## చెత్త పాయింట్‌లు శుభ్రం చేయకపోతే ఫెనాల్టీలు

గండిపేట్(క్రైం మిర్రర్): చెత్త పాయింట్‌లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోతే రామ్‌కీకి ఫెనాల్టీలు విధించడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ సూచించారు. సోమావారం శాస్త్రీపురం డివిజన్ అబిదా మసీదు వద్ద నైట్ షిఫ్ట్‌లో ఓపెన్ పాయింట్‌పై చెత్తను తొలగించకపోవడంతో రామ్‌కీ సంస్థకు రూ.10 వేల ఫెనాల్టీ విధించారు. ఆయన మాట్లాడుతూ షిఫ్ట్‌ల వారిగా జీవీపీ పాయింట్లను క్లీయర్ చేయాలన్నారు. రామ్‌కీకి ఇచ్చిన నివేధిక ప్రకారం వారు మూడు షిఫ్ట్‌లో పాయింట్‌లను క్లీయర్ చేయాల్సి ఉందన్నారు. కానీ దీనిని అమలు చేయకుండా పాయింట్‌లను పెండింగ్ పెడుతున్నారన్నారు. ఇలా చేస్తే రోజు వారిగా ఫెనాల్టీలు విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

